

# కథా సరిత్సాగరం

అయలసోమయాజుల నీలకంఠేశ్వర

## జగన్నాథశర్మ

# కథా సరిత్సాగరం

ఎ.ఎస్. జగన్నాథశర్మ

అమరావతి పబ్లికేషన్స్
సాయిబాబా రోడ్, గుంటూరు

**KATHASARITSAGARAM** *(Selected Short Stories) by*
**A.N.JAGANNADHA SHARMA**

---

*ప్రథమ ముద్రణ :* **జూన్ 2011**

*ప్రతులు:* ***1000***

**© రచయిత**

*కవర్ ఇలస్ట్రేషన్ :* **బాలి**

*కవర్ డిజైన్ :* **రమణజీవి**

*లోపలి బొమ్మలు :* **పినిశెట్టి**

*లే అవుట్ డిజైన్ :* **కె. రామకృష్ణ**

*ప్రచురణ:* **అమరావతి పబ్లికేషన్స్,**
సాయిబాబా రోడ్, గుంటూరు-522007
ఫోన్: 0863-2333363

*సోల్ డిస్ట్రిబ్యూటర్స్:* **విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, హైద్రాబాద్-1**

*ప్రతులకు:* **విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని శాఖలు**

*ముద్రణ :* **చరిత గ్రాఫిక్స్,** హైదరాబాద్

*వెల : రూ.* **130**



## అంకితం

*ఈ కథాసరిత్సాగరాన్ని నవ్యవీక్లీలో ప్రచురించి ప్రోత్సహించిన ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ* ***వేమూరి రాధాకృష్ణ*** *గారికి హృదయపూర్వకంగా...*

# ఇదీ వరస...


| | | |
|---|---|---|
| 1. విదూషకుని కథ | .... | 05 |
| 2. శక్తిదేవుని కథ | .... | 34 |
| 3. సుందరసేనుని కథ | .... | 61 |
| 4. కర్పూరిక కథ | .... | 80 |
| 5. గుణశర్మ కథ | .... | 94 |
| 6. మదనసుందరి కథ | .... | 114 |
| 7. కీర్తిసేన కథ | .... | 125 |
| 8. శివ మాధవుల కథ | .... | 135 |
| 9. హరిశర్మ కథ | .... | 144 |
| 10. లక్ష్మీ కటాక్షం | .... | 149 |
| 11. తెలివి | .... | 153 |
| 12. కొండ చిలువ | .... | 157 |
| 13. అదృష్టం | .... | 160 |
| 14. గుర్తు | .... | 163 |
| 15. జోస్యుడు | .... | 164 |



# విదూషకుని కథ

పూర్వం ఉజ్జయిని నగరాన్ని ఆదిత్యసేనుడు పాలించేవాడు. పరాక్రమానికి అతను పెట్టింది పేరు. చక్రవర్తి అయినా అహంకారం లేని వ్యక్తి. అతని రథం అతి గొప్పది. సూర్యుని రథాన్ని మించి పరుగుదీస్తుందది. అతని ముందు అందరూ తలలొంచాల్సిందే! రాజులు తమంతట తాముగా సామంతులని ప్రకటించుకోవాల్సిందే! విజయయాత్ర చేస్తూ చేస్తూ ఒకనాడు ఆదిత్యసేనుడు గంగాతీరాన విడిది చేశాడు. ఆ సంగతి తెలుసుకున్న వైశ్య శ్రేష్ఠుడొకడు, రాజుని కలిసి తన మనసులోని మాటను విన్నవించుకున్నాడు.

''మహారాజా! నాకో కూతురు ఉంది. పేరు తేజస్వతి. రత్నంలాంటి పిల్ల. మీరు పెళ్ళి చేసుకుంటానంటే ఆమెను మీకు ఆనందంగా అందజేస్తాను''

''ముందు ఆమెను చూడనీయండి'' అన్నాడు ఆదిత్యసేనుడు.

''చూడండి'' అంటూ పరదాల చాటున దాగిన తేజస్వతిని ''రామ్మా'' అంటూ పిలిచాడు తండ్రి. వచ్చిందామె. సిగ్గుపడుతూ నిలుచుంది. ఆదిత్యసేనుడు చూశాడామెను. అద్భుత సౌందర్యరాశి. తనెన్నడూ అంత అందగత్తెను చూడలేదనుకున్నాడతను. పెళ్ళికి ఒప్పుకున్నాడు. తేజస్వతిని పెళ్ళి చేసుకుని ఆమెను పట్టపురాణిని చేశాడు రాజు. మామగారికి వెల కట్టలేని కానుకలు అందజేశాడు.

పెళ్ళయిన దగ్గర్నుంచి ఆదిత్యసేనుడికి తేజస్వతే లోకమయింది. ఆమెను క్షణం కూడ వీడి ఉండలేని స్థితికి చేరుకున్నాడు. పగలూ రాత్రి అంతఃపురాన్ని అంటిపెట్టుకుని ఉండడంతో, రాచకార్యాలు నిర్వర్తించకపోవడంతో శత్రు రాజులకు అది అదనయింది. సామంతులను కొందరిని కూడగట్టుకుని వారు తిరుగుబాటు చేశారు. స్వతంత్రులమని ప్రకటించారు. పట్టించుకోలేదు ఆదిత్యసేనుడు. కొన్నాళ్ళకు తేజస్వతి ఒక చక్కని కూతుర్ని కన్నది. తండ్రి అయిన తర్వాత ఆదిత్యసేనుడు మళ్ళీ అన్నీ పట్టించుకోసాగాడు. రాచకార్యాలు నిర్వర్తిస్తూ శత్రువులను తుద ముట్టించేందుకు దండెత్తాడు. యుద్ధానికి సిద్ధమవుతోన్న రాజుతో పిల్లతో పాటుగా తానూ వస్తానన్నది తేజస్వతి. కాదనలేదు రాజు. ఆమెను పట్టపుటేనుగు మీద ఎక్కించి సైన్యం మధ్యలో ఆ ఏనుగును ఉంచి ప్రయాణించ సాగాడు. ఆదిత్యసేనుడు గుర్రం మీద ప్రయాణిస్తున్నాడు. ఆ గుర్రం ఎటువంటిదంటే...అది వేగంగా పరుగుదీస్తే ముందరి కాళ్ళు దాని నోటికి తాకుతాయి. అంత గొప్పది ఆ గుర్రం. గాలితో పోటీ పడుతున్నట్టుగా పరుగుదీస్తుందది. దాని వేగానికీ , గిట్టల తాకిడికీ నేల

తట్టుకోలేదనిపిస్తుంది. రాజు హెచ్చరించాలి దాన్ని. హెచ్చరిస్తే రెచ్చిపోతుంది. అయితే ఆదిత్యసేనుడు దాన్ని నడిపిస్తున్నాడంతే! ఏనుగు మీది తేజస్వతిని చూస్తూ నవ్వుతూ నడుస్తున్నాడు. అంతలో తల్లి ఒడిలోని పాప నవ్వింది. ఆ నవ్వుకి సమాధానంగా రాజు గారు నవ్వడంతో అప్రయత్నంగా అతని కాళ్ళు గుర్రాన్ని పరుగుదీయమని హెచ్చరించినట్టుగా తాకాయి. అంతే! అంతా చూస్తూండగానే గుర్రం వాయువేగంతో పరుగుదీసింది. గుర్రాన్ని ఆపే ప్రయత్నం చేస్తున్నా ఆగలేదది. రాజుగారిని గమనించి రౌతులు కొందరు ఆ గుర్రాన్ని అదుపు చేసేందుకు పరుగుదీసినా లాభం లేకపోయింది. దాని పరుగు ముందు రౌతులు వెనకబడిపోయారు. గుర్రం...గుర్రం మీది రాజు కనుమరుగయిపోయారు. ఎంత వెతికినా కనిపించకుండా పోయారు. తక్షణం మంత్రులంతా కూడబలుక్కుని సైన్యాన్ని వెనక్కి మళ్ళించారు. ఉజ్జయినికి తేజస్వతినీ, ఆమె కూతుర్నీ చేర్చి అంతఃపురాన్ని కట్టుదిట్టం చేశారు. కోట తలుపులు మూసి ప్రాకారాన్ని పరిరక్షించసాగారు.

''రాజుగారేరి? ఎక్కడ'' అని అడిగిన ప్రజలకు అసలు విషయాన్ని దాచిపెట్టి ''వస్తారొస్తారు! ప్రజాక్షేమం కోసం తపస్సు చేస్తున్నారు'' అని చెప్పి, రాజును వెతకసాగారు.

ఆదిత్యసేనుడితో పరుగుదీసిన గుర్రం పరుగుదీసి పరుగుదీసి వింధ్యారణ్యంలో ఆగింది. అక్కడ ఎటు చూస్తే అటు సింహాలు. వాటి చూపు నుంచి తప్పించుకోవడం అసాధ్యం. ప్రాణభయం పట్టుకుంది రాజుకి. ఏం చేయాలో దిక్కు తోచలేదు. ఆఖరికి రాజునన్న అహాన్ని విడిచి గుర్రం కాళ్ళు పట్టుకున్నాడతను.

''నన్నీ సింహాలకు ఆహారం చేయకు! ఏదేని సురక్షిత ప్రదేశానికి తీసుకునిపో'' అని వేడుకున్నాడు. కన్నీరు పెట్టుకున్నాడు. గుర్రానికి జాలి కలిగింది. రాజును ఎక్కించుకుని మళ్ళీ అదే వేగంతో ప్రయాణించి



చలచల్లని తోటల మధ్య నుంచి సెలయేళ్ళ మధ్య నుంచి పరుగుదీసి సూర్యుడు అస్తమించే సమయానికి ఉజ్జయిని సమీపానికి చేర్చింది. అంతలో చూస్తుండగానే సూర్యుడు అస్తమించాడు. చీకటి పడింది. నగర ద్వారం మూసుకుపోయింది. ద్వారం దగ్గర ఎంతగా అరిచినా ఫలితం లేకపోవడంతో దిక్కుతోచక చూస్తున్న రాజుని ఊరి బయట గల శ్మశానం పక్కనున్న మఠానికి తీసుకునిపోయి అక్కడ నిలిచింది గుర్రం. అది బ్రాహ్మణ మఠం. గుర్రం దిగి రాజు మఠంలోకి ప్రవేశించాడు. బాగా అలసిపోయి దుమ్ముకొట్టుకుని పోయి ఉన్న రాజును అక్కడి బ్రాహ్మణులు రాజుగా గుర్తించక కాటికాపరో లేదంటే దొంగో అనుకుని అతనిని లోపలికి రానీయలేదు కొందరు. అడ్డుకున్నారు. ఇంకొందరు మఠంలోకి రా రమ్మని ఆహ్వానించసాగారు. రాజు చేయిపట్టి ముందుకు లాగారు. రమ్మని వీరూ, రావద్దని వారూ ఇరు వర్గాలూ గొడవపడసాగాయి. ఒకరి మీద ఒకరు గట్టిగా కేకలేసుకుంటుంటే అప్పుడు మఠం లోపలి నుండి అంతెత్తు మనిషి, మహా బలశాలి, యువకుడు ఒకడు అక్కడికి వచ్చి 'ఆగండి' అన్నాడు. అది ఆజ్ఞలా వినవచ్చిందేమో ఇరువర్గాలూ గొడవపడడం మానుకున్నాయి.

''నా పేరు విదూషకుడు! మీ పేరు?'' అడిగాడు ఆ యువకుడు.

పేరు చెప్పలేదు రాజు. ఆకలి అన్నట్టుగా సైగ చేశాడు. దాంతో రాజుని లోపలికి తీసుకుని వెళ్ళి అతనికి కడుపు నిండా అన్నం పెట్టాడు విదూషకుడు. దాహం అంటే నీరందించాడు.

''నా గుర్రం కూడా బాగా అలసిపోయింది'' చెప్పాడు రాజు. విదూషకుడు గుర్రానికి కూడా తగినంత దాణా వేసి దాని ఆకలి కూడా తీర్చాడు. నిద్ర ముంచుకుని వస్తున్నట్టుగా రాజు ఆవలింత తీస్తే-

''పడుకోండి'' అని శయ్యను చూపించాడు. పడుకున్నాడు రాజు. గొడవ సద్దుమణిగి బ్రాహ్మలు కూడా నిద్రపోతున్నారు. విదూషకుడు మఠం మధ్యలో నిటారుగా నిలబడి కళ్ళు మూసుకున్నాడు. చేతులు జోడించి అగ్నిదేవుని మనసులో ప్రార్థించాడు. అంతే! అతని చేతిలో పెద్ద ఖడ్గం ప్రత్యక్షమయింది. అది ఆగ్నేయాస్త్రం. దానిని పట్టుకుని విదూషకుడు మఠానికి కాపలా కాయసాగాడు. ఇదంతా రాజు ఓరకంట గమనించాడు. విదూషకుణ్ణి మనసులోనే అభినందించాడు. నిద్రపోయాడు. తెల్లగా తెల్లారింది. కాలకృత్యాలు తీర్చుకుని రాజు సిద్ధమయ్యేనాటికి గుర్రం కూడా ప్రయాణానికి సిద్ధమయింది. దాన్ని అలా సిద్ధం చేశాడు విదూషకుడు. సెలవు తీసుకుని రాజు వెళ్ళిపోయాడు. ఉజ్జయిని చేరుకున్నాడు. భార్య తేజస్వతికీ, మంత్రివర్గానికీ, ప్రజలకీ ఆనందాన్ని కలిగించాడు. మర్నాడు మఠంలోని బ్రాహ్మణులందరినీ ఆహ్వానించి సభ తీర్చాడు ఆదిత్య సేనుడు. రాజును చూసి బ్రాహ్మలంతా ఆశ్చర్యపోయారు. రాజుని రాజుగా గుర్తించలేని తమ అవివేకానికి బాగా చింతించారు. విదూషకుణ్ణి మెచ్చుకున్నారు.

''రాజుగారిని ఎలా గుర్తించగలిగావు?'' అనడిగారు.

''ఆయన్ని రాజుగా గుర్తించి ఆదరించలేదు. సాటి మనిషిగా గుర్తించి ఆదుకున్నాను'' అన్నాడు విదూషకుడు. ఆ మాటకి రాజు ఎంతగానో ఆనందించి, రాత్రి మఠంలో జరిగినదంతా సభకు వివరించి విదూషకునికి వెయ్యి గ్రామాలు బహుమతిగా ఇచ్చాడు. మంచి రథాన్ని కానుకగా అందజేశాడు. ఆస్థాన పురోహితునిగా విదూషకుణ్ణి నియమించి గొప్పవారికి చేసిన సాయం వట్టిపోదని నిరూపించాడు. తనకు లభించిన ఐశ్వర్యంలో

సగభాగాన్ని మఠానికి బదలాయించి, రాజును సేవిస్తూ గడపసాగాడు విదూషకుడు. మఠంలోని బ్రాహ్మలు విదూషకుడిచ్చిన ఐశ్వర్యాన్ని అనుభవిస్తూ అతన్ని లెక్కచేయకుండాపోయారు. అయినా విదూషకుడు బాధపడలేదు. ఇలా రోజులు గడుస్తుండగా ఒకనాడు....

## 2

బ్రాహ్మణ మఠానికి చక్రధరుడు వచ్చాడు. అప్పుడక్కడి పరిస్థితి ఎలా ఉందంటే...విదూషకుడు కలుగజేసిన ఐశ్వర్యంతో బ్రాహ్మణులు 'నేను గొప్పంటే నేను గొప్ప' అంటూ ఒకరి మీద ఒకరు పెత్తనం కోసం, ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటున్నారు. బుగ్గలు పొంగిస్తూ, జబ్బలు చరుస్తూ తమంతటి వారు లేరంటే లేరంటున్నారు. వారందరినీ గమనించాడు చక్రధరుడు. అతనికి ఎందుకో వీళ్ళందరికీ బుద్ధి చెప్పాలనిపించింది. తప్పొప్పులు ఎత్తి చూపించాలనిపించింది. దాంతో బ్రాహ్మణులందరినీ సమావేశపరిచాడు.

''డబ్బుంటే ఇంతే! అధికారం కావాలనిపిస్తుంది. తప్పు మీది కాదు, మిమ్మల్ని భాగ్యవంతుల్ని చేసిన ఆ విదూషకునిది తప్పు! మీరిలా అధికార వ్యామోహంలో పడి, మీకిచ్చిన గ్రామాలను పాడు చేసుకుంటున్నారు. అది క్షమించరాని నేరం'' అన్నాడు చక్రధరుడు.

''మంద ఎక్కువయితే మఠానికి చేటు అన్నట్టుగా నాయకులు ఎక్కువయితే నానారకాల బాధలూ పడాల్సి వస్తుంది. అప్పుడు నాయకులు లేకపోతేనే సుఖమనిపిస్తుంది. నాయకులు వద్దనిపించి భగవంతుడే దిక్కు అనుకోవడం మేలనిపిస్తుంది'' అన్నాడు మళ్ళీ.

''మీరు నిజంగా సమర్థుణ్ణి కావాలనుకుంటే, ఆ సమర్థుని పాలనలో మీరంతా సుఖంగా ఉండాలనుకుంటే మీలో మీరే ఎవరినయినా వీరుణ్ణీ, ధీరుణ్ణీ నాయకునిగా ఎన్నుకోండి'' అన్నాడు చక్రధరుడు. ఆ మాటలకు ''అయితే నేను వీరుణ్ణి! కాదు కాదు ధీరుణ్ణి'' అంటూ బ్రాహ్మలంతా ముందుకొచ్చారు. సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. ఇలా కాదనుకున్నాడు చక్రధరుడు. సమస్యకు పరిష్కారం కావాలనుకుని పందెం పెట్టాడు.

''రాజ్యం వీర భోజ్యం అన్నారు. కాబట్టి వీరులదే రాజ్యం. అయితే వీరుడు ఎవరంటే... ఎవరయితే శ్మశానంలో ఉరి తీయబడిన దొంగల ముక్కులు కోసుకుని వస్తారో వారే మీకు నాయకుడు. ఈ రోజే ముగ్గురు దొంగలను ఉరి తీశారు. ఆ ముగ్గురి ముక్కులూ అర్థరాత్రి కోసుకుని రాగలగాలి'' అన్నాడు చక్రధరుడు.

''నేను కోసుకుని వస్తాను'' గట్టిగా వినవచ్చిందో గొంతు. ఎవరది అన్నట్టుగా అంతా అటుగా చూశారు. ఇంకెవరు? విదూషకుడు! ఎప్పుడొచ్చాడో కాని స్తంభానికి చేరబడి నిల్చుని ఉన్నాడు. రాజసం ఉట్టిపడు తోందతనిలో.

''అర్థరాత్రి! శవాల ముక్కులు కొయ్యాలి! ఆలోచించుకో'' అన్నారు బ్రాహ్మలు.

''కోసుకుని వస్తానంటున్నానుగా'' అన్నాడు విదూషకుడు.

''అలా కోసుకుని వచ్చినప్పుడు నువ్వే మా నాయకుడివి'' ఒక్కసారిగా అన్నారంతా.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=708**

*  *  *

**Read other books of A.N. Jagannadha Sharma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=50**